సంగారెడ్డి మెదక్
సోమవారం17 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:09



02

## ఇవి వాహనాలతో ఖర్చు తగ్గింపు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





# మహిళల కోసం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం






**మెదక్ (ప్రజాజ్యోతి ),**

మెదక్ తెలంగాణ రక్షణ సేనటీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్ఆధ్వర్యంలో, సింధు హాస్పిటల్స్, హైటెక్ సిటీ, హైదరాబాద్ వారి సహకారంతో మహిళల కోసం ప్రత్యేక ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ఆదివారం, ఆగస్టు 16, 2026న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, మెదక్‌లోని పిల్లికోటియాల బస్తీ దవాఖాన, డబుల్ బెడ్‌రూమ్ వద్ద నిర్వహించబడింది. ఈ సందర్భంగా బట్టి అజయ్ గారు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు ఇలాంటి ఉచిత వైద్య సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో ఒక్కో మహిళకు సుమారు రూ. 20,000 నుంచి రూ. 30,000 వరకు విలువైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.

☞ మిగతా 2 లో

# పట్టపగలే పొల్యూషన్ వెదజాలుతున్న పరిశ్రమలు?

- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రభుత్వ అధికారులకు సెల్ఫోన్ ఏలియన్ పరిస్థితిలో ప్రభుత్వం ఉందా?
- ఉంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఎవరికి పరిచయం ఉన్నారు వారి నెంబర్లు ఎవరికి తెలుసు అనే సందేశాలు ప్రజల్లో మొదలవుతున్నాయి
- పి సి బి అధికారుల నిర్లక్ష్యమే కారణం
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు మారిన వారి ఫోన్ నెంబర్లు మాత్రం పరిశ్రమలకే పరిమితం
- పరిశ్రమల పొల్యూషన్ వల్ల ప్రజలకు తీవ్ర అస్వస్థత






**మనోహరాబాద్, ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి )**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో రెండవ పారిశ్రామిక ప్రాంతమైన టి జి ఐ సి పారిశ్రామిక ప్రాంతంలో పట్టబగలే పలు పరిశ్రమలు పొల్యూషన్ విడుదలడంతో ప్రజలకు తీవ్ర అష్టోత్తర గురవు తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కనే ఆనుకున్న పరిశ్రమల నుంచే వాయు కాలుష్యం వెదజల్లడంతో కార్మికులు వాహనదారులు పాదాచార్యులు పొగ వల్ల ఊపిరి పీల్చుకోక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ అశ్వద్దత గురవుతున్నారు. పిసిబి అధికారులు నిర్లక్ష్యమే కారణం అంటూ పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

మిగతా 2 లో



# పట్టపగలే పొల్యూషన్ వెదజాలుతున్న పరిశ్రమలు?

మొదటిపేజీ తరువాయి

ఇదిలా ఉంటే నిత్యం పరిశ్రమలో పొల్యూషన్ చట్టం ప్రకారం తనిఖీలు చేయాల్సిన పొల్యూషన్ సంబంధిత అధికారులు మహాప్రస్థానాలు పుచ్చుకుంటున్నారని ఇప్పటివరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు బదిలీ అయినా వారి నెంబర్లు మాత్రం ఎవరికి తెలువకుండా పెట్టుకున్నారని పలువురు పలువురు అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో పలువురులు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ముట్టు చప్పుడు కాకుండా పరిశ్రమల వద్దకు వచ్చి నయన భయానతో పాటు చేతి కందిన కాడికి దోచుకుంటున్నారని పరిశ్రమల పని చేసే వారే సమాచారం ఇస్తున్నారు. వాయు పొల్యూషన్ శబ్ద కాలుష్యం పరిశ్రమలు తయారై మూడు చరకుల దుర్వాసనతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్న ఇటు సేఫ్టీ అధికారులు అటు లేబర్ సంబంధిత అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తనకు దోచిన కాడికి అందుకొని ప్రజల ప్రాణాలతో చెలగాట లాడుతున్నారని పలువురు విమర్శిస్తున్న మాకు జీతం ప్రభుత్వం ఇస్తుంది తప్ప ప్రజలు ఇవ్వడం లేదు కదా అని అనుకొనే ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. కొండాపూర్, కలకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, డిల్లాయి, ఈ గ్రామాల చుట్టూ విపరీతమైన పరిశ్రమలు ఉండటంతో ప్రజలు రాత్రి వేళలో నిద్రలేక అనారోగ్యాల పాలవుతున్న శబ్ద కాలుష్యం మాత్రం విపరీతంగా వస్తుందని ఆయా గ్రామాల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాయు కాలుష్యంతో రోడ్డుపై వెళ్లాలంటే పొగ తూర్పు పోయి వాహనపై వెళ్లాలంటే కళ్ళల్లోకి వాయిస్ కాలుష్యం ద్వారా వచ్చే పోగా చురుకు పోతుందని వాహనదారులు వాపోతున్నారు. పలు పరిశ్రమలలో తయారయ్యే ముడిచారుకుల దుర్వాసనతో పరిశ్రమలలో పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతుందని కార్మికులు పరిశ్రమ పక్క నుంచి వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పిసిబి అధికారులపై పరిశ్రమ యజమాన్యాలపై మండిపడుతూ పిసిబి అధికారులు ఉన్నారా లేక వారి వంతు వాట తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి లేకపోతే సంబంధిత అధికారులు సరైన పని రీతి పని చేయరని పలువురు వాపోతున్నారు.

## ఇవి వాహనాలతో ఖర్చు తగ్గింపు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మెదక్ (ప్రజా జ్యోతి)

పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో రాజన్న ఇవి మోటార్స్ ఏర్పాటుచేసిన విద్యుత్ వాహనాల ప్రదర్శనలను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రారంభించారు పెరుగుతున్న ఇందానా ధరల నేపథ్యంలో ఇవి వాహనాలు ఆర్థికంగా ప్రయోజన కరమన్నారు నిర్వహణ ఖర్చులు తక్కువ ఉండడంతో పాటు కాలుష్య నియంత్రణకు దోహద పడతాయి నీ తెలిపారు పర్యావహర్నిత రవాణాలను ప్రోత్సహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ కల్లేరు మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి శంకర్ గౌడ్ సురేష్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు





## మహిళల కోసం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం

మొదటిపేజీ తరువాయి

క్యాన్సర్ నిర్ధారణ అయిన మహిళలకు సింధు హాస్పిటల్స్‌లో ఉచితంగా సర్జరీలు, చికిత్స అందించే కార్యక్రమాన్ని కూడా బట్టి అజయ్ గారు కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేనటీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పా రమేష్, నందకిశోర్, కాసాపురం అశోక్, జంగం నాగరాజు, వేపూరి శ్రీనివాస్, ప్రేమ్, మధు కార్తీక్, ముహమ్మద్ సమీర్, జుబేర్, సాయి, రిజ్వాన్, చంద్రపాల్ సార్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అలాగే సింధు హాస్పిటల్స్ యాజమాన్యం, స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు శిబిరంలో పాల్గొని మహిళలకు వైద్య సేవలు అందించారు.ప్రజాసేవే లక్ష్యంగా మెదక్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని బట్టి అజయ్ తెలిపారు. రానున్న వారాల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి క్యాటరాక్ట్ (కంటి శుక్లం) సర్జరీలు మరియు ఇతర కంటి శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా అందించే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపారు.

# రేపు కలెక్టరేట్లో, ప్రజావాణి కార్యక్రమం రద్దు

మెదక్ (ప్రజాజ్యోతి)

ప్రజావాణి హాల్లో జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ. డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం.ఆర్డీవో ,తాసిల్దార్ కార్యాలయాల్లో యధావిధిగా .ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ

""మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్""

కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్ నందు 17.08.2026 న మధ్యాహ్నం 12:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు. మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ. డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు . అధికారులందరూ వారికి కేటాయించిన విధుల్లో నిమగ్నమై ఉన్నందున రేపు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. మండల ప్రజావాణి యధావిదంగా కొనసాగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు**

# పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుతురు

మెదక్ (ప్రజా జ్యోతి )

పెద్ద శంకరంపేట మండలం గ్రామం కట్టెల వెంకటాపురం లో విద్యుత్ దీపాలు పట్టపాగలే వేగులుతున్నాయి అధికారుల నిర్లక్ష్యమని గ్రామస్తులు కోరుతున్నారు గ్రామంలో ఒకపక్క గ్రామపంచాయతీ స్ట్రీట్ లైట్లు బిల్లులు బాగానే ఉన్నాయి అంటున్నారు అలా అయితే పట్టపగలే వెలుగుతే ఎలా అని గ్రామస్తులు కోరుతున్నారు అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపించాలని కోరుతున్నారు



# హనుమాన్ చాలీసా పారాయణంతో దద్దరిల్లిన మెదక్ పట్టణం





మెదక్ (ప్రజాజ్యోతి)

శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఆదివారం ఉదయం నాలుగు గంటల వరకు మెదక్ పట్టణంలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి సన్నిధిలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంతో మెదక్ పట్టణం దద్దరిల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తగా వైద్య శీను వ్యవహరించారు. మెదక్ చుట్టుపక్క గ్రామాల నుంచి భజన కళాకారులు భరతనాట్య కళాకారులు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ప్రతినిధులు మంగళ శనివారం చాలీసా పారాయణం చేసే భక్త బృందాలు వేల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రామ భక్త భజన పరివార్ అధ్యక్షులు సతీష్ పటేల్ ఆహ్వానం మేరకు మహా భజన కార్యక్రమనికి విచ్చేసిన ధర్మ రక్షక పౌండరూ చికోటి ప్రవీణ్ , ధర్మ ప్రచారకులు అడిగే కార్తీక్ ,రాష్ట నాయకులు కాంఠరెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొనడం జరిగింది. కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి జి సాయికుమార్ పృథ్వీరాజ్ ప్రతాప్ రెడ్డి కోశాధికారి మంగళ రోహన్ గౌడ్ అభినయ చారి అవారి రమేష్ లోకేష్ గౌడ్ సాయి ఎల్లంకి, భరత్ విక్రమ్ కిరణ్ యాదవ్ రితీష్.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో పలు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆదివారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు ఎం. పద్మాదేవేందర్రెడ్డి, పట్లోళ్ల శశిధర్రెడ్డితో కలిసి ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. గాంధారిపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కూచిన్ పల్లి విష్ణువర్ధన్రెడ్డి తల్లి సువర్ణ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా శానాయిపల్లికి చెందిన కర్రి పెద్ద వెంకయ్య కుటుంబాన్ని, ఎల్లాపూర్ గ్రామానికి చెందిన గొల్ల గోపాల్ కుటుంబాన్ని పరామర్శించి ఇరు కుటుంబాలకు రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విశ్వవర్ధన్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, నాయకులు మహిపాల్రావు, ప్రభుగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా బూచినెల్లి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)**




జహీరాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచినెల్లి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులు కలిసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలకు చేరుకొని త్రివర్ణ పతాకాన్ని చేతిలో పట్టుకొని పాఠశాల నుండి గ్రామంలో దేశభక్తి నినాదాలు చేస్తూ వీధి వీధిన తిరుగుతూ స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర వీరులకు స్మరిస్తూ వారికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు తదుపరి పాఠశాలలకు చేరుకొని పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు  లాల్లయ్య ఎగుర వేయగా విద్యార్థులు జాతీయగీతం ఆలపించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు అధ్యక్షతన జరిగినది. విద్యార్థుల ఆట పాట మరి సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు హిందీ ప్రచార సమితి జహీరాబాద్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్ మాట్లాడు తూ స్వాతంత్ర పోరాటంలో 'వందేమాతరం' మరియు 'ఏక్ హృదయ హోభారతజనని'అనే నినాదాలతో స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా గత మార్చిలో పదవ తరగతి పరీక్షలలో మా పాఠశాల నుండి అత్యధిక మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన డి సహస్ర సి సమంత బి హెప్సిబా ఏ వీణ కుమారి ఎం అమూల్య ఎం సాంసన్ లను హిందీ ప్రచార సమితి జహీరాబాద్ ఆధ్వర్యంలోశాలువా మెమొంటో మరియు ప్రశంస పత్రాలతో సన్మానించారు. ముఖ్యంగా ఈ సంవత్సరం 10వ తరగతిలో చదువుతున్న విద్యార్థులకు సంస్థ తరపున ఐడి కార్డులు ప్రధానం చేశారు మరియు ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు చదువు తున్న విద్యార్థులకు జూన్ జూలై మాసంలో 100% హాజరు కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామ సర్పంచ్ శ్రీమతి సునీత శ్రీనివాసును సంస్థ తరపున బూచి నెల్లి గ్రామంలో ప్రజలకు ఉత్తమ సేవలను అందిస్తున్నందున మా సంస్థ తరపున వారికి శాలువాతో సేవా రంగ పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు  లాలయ్య సాహ ఉపాధ్యాయులు గోపాల్ నర్సింలు సంజీవ్ కుమార్ లక్ష్మీనారాయణ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

# ఘనంగా పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరణ





**జహీరాబాద్, ఆగస్టు 16**

**(ప్రజా జ్యోతి న్యూస్)**

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తయిన ఈ చారిత్రాత్మక ఘట్టం సందర్భంగా పంచాయతీ కార్యాలయం లో జాతీయ జెండాను ఆవిష్కరించడం ఎంతో గర్వకారణం. సర్పంచ్ దాసరి మచ్చెందర్ సందేశం "మన దేశ స్వేచ్ఛ కోసం, స్వతంత్ర భారత్ కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత. 80 ఏళ్ల స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్న మనం, గ్రామీణాభి వృద్దే ధ్యేయంగా ముందుకు సాగాలి. మన గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దడమే మనం మన దేశానికి, స్వాతంత్ర్య సమర యోధులకు ఇచ్చే నిజమైన నివాళి. గ్రామంలోని ప్రజలందరూ ఐక్యమత్యంతో మెలుగుతూ, పరిశుభ్రత, విద్య, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నాను." ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీ కార్య దర్శి వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తిని చాటుదాం మన పంచాయతీ అభివృద్ధికి పునరంకితమవుదాం అని అన్నారు.



# హుగ్గెల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## " జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ. విమల శ్రీనివాస్ రెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)**

హుగ్గెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. హుగ్గెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందాలి..!

## - దత్తగిరి పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్

**జహీరాబాద్, ఆగస్టు 16(ప్రజా జ్యోతి న్యూస్)**

బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధి పతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో యువత దేశాభివృద్ధిలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి, సేవాభావం పెంపొందాలని ఆకాంక్షించారు. వేడుకల్లో బర్దిపూర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు దత్తగిరి ఆశ్రమ వేదపాఠశాల విద్యార్థు లు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆశ్రమ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో సందడిగా మారింది.





# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

## - ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యశీ కోసం పోరాడిన మహానియుల త్యాగాలను స్మరించుకుంటు, దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలసి ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రా రెడ్డి, శివ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, యస్. గోపాల్, యండి.సలీమ్, హసన్ పర్వాన, చెంగల్ జైపాల్, యం.మల్లేశం, యస్.శ్రీనివాస్, పాండు, కె.మల్లేశం, ముబిన్, సంగీత, గోపాల్, జగన్నాథ్ రెడ్డి, మల్లేష్, ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్, రాజు, క్రిష్ణ, జగన్, శేఖర్, శ్రీనివాస్, అశోక్, మోహన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సభను అడ్డుకుంటారనే నెపంతో బీజేపీ బీజేవైఎం నాయకులు ముందస్తు అరెస్ట్

**జహీరాబాద్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)**

శనివారం సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ముందస్తు హౌస్ అరెస్టుచేసి జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సంగారెడ్డిలో సీఎం కార్యక్రమం సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రశ్నించ కుండా, నిరసన వ్యక్తం చేయకుండా ముందస్తు గా నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయ కుండా ఉద్యమాలను అణచి వేయడం సరైన పద్ధతి కాదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చాలి. ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టుల తో ప్రజల గొంతును నొక్కలేరు. ప్రజా సమస్యల పై తెలంగాణ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని పూల సంతోష్. శ్రీనివాస్ గౌడ్. శ్రీనివాస్ గుప్తా సుదీర్ బండారి. బొగ్గుల సంతోష్. అప్పం శ్రవణ్. నరేష్ పాటిల్. సోమ అనిల్. శ్రీకాంత్. సురేష్ పూరి. జగన్నాథ్, చందు రుషబ్ తదితరులు పాల్గొనారు.



# ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా శివచందర్

**అందోల్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):**



భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్య క్షుడిగా ఆందోల్‌కు చెందిన ఆర్. శివచందర్ నియమితు లయ్యారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించగా, శివచందర్‌కు జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా శివచందర్ మాట్లాడుతూ.. పార్టీ నాయకత్వం తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోణం విట్టల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఓబీసీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని శివచందర్ పేర్కొన్నారు.




# సంగారెడ్డిలో జరిగిన ముఖ్యమంత్రి సభతో జిల్లా ప్రజలకు జరిగిన మేలేమిటి

## - ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి న్యూస్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి అది దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజు జిల్లాకు వచ్చి సభలో దేశ స్వాతతంత్ర్యం కొరకుపోరాడి ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను స్మరించుకోకుండా, కేవలం బిఆర్ఎస్ పార్టీ పైన, మాజీ మంత్రి హరీష్ రావు పైన నిందలు వేయడం విమర్శించడం వర్షాలు పడకూడదని, కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవాలని క్షుద్రపూజలు చేశారని నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజా స్వామ్యంలో ప్రభుత్వాలను క్షుద్రపూజలు కాదు,ప్రజలు ఓట్లతో ఎన్నుకొంటారు,ప్రజల తీర్పుతోనే ప్రభుత్వాలు ఏర్పడుతాయి, క్షుద్రపూజల వల్ల ప్రభుత్వాలు వస్తాయనే విదంగా మాట్లాడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే, ముఖ్యమంత్రి స్థాయికి తగినది కాదు. క్షుద్రపూజల వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లు, మీరు ముఖ్యమంత్రి అయినట్లు ప్రజలకు అనుమానం కలుగుతున్నది. ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్నాడు జిల్లాకు మేలు జరుగుతుంది అనిప్రజలు భావించారు. కానీ పచ్చి అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేయడానికే ప్రయత్నించడం కాంగ్రెస్ పార్టీ సాంస్కృతికి నిదర్శనం,.జిల్లాలోని రోడ్ల గురించి, తాగునీటి గురించి, పెండింగ్ ప్రాజెక్ట్ ల గురించి అభివృద్ధి గురించి నిధుల మంజూరు ప్రకటిస్తే ప్రజలకు మేలు జరిగేది. ప్రజలు సంతోషించే వారు. సింగూర్ ప్రాజెక్టు లోని నీటిని పూర్తిగా దిగువకు వదిలిపెట్టడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయాయి ఇలాంటి సమయంలో రైతుల సమస్యలు, సాగునీటి పరిస్థితి, సింగూర్ ప్రాజెక్టు భవిష్యత్తు,భూగర్భ జలాల పరిస్థితిపై మాట్లాడకుండా రాజకీయ ఆరోపణలు చేయడం చూస్తే ప్రజలు రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉన్నదో అర్థం అవుతున్నది. ముఖ్యమంత్రి గతంలో జహీరాబాద్ వచ్చినప్పుడు నిమ్స్ లో భూములు కోల్పోయిన రైతులకు పట్టణంలో 5,000 ప్లాట్లు ఇస్తామని చెప్పారు బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెప్పడం జరిగింది. అది నేటికి నెరవేర లేదు, జహీరాబాద్ నారాయణఖేడ్ ప్రాంతంలోని రైతుల కొరకు సంఘమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్ట్ 3లక్షల ఎకరాలకు నిరందించే ప్రాజెక్ట్ బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేస్తే దాన్ని నేటి వరకు మొదలు పెట్టలేదు. మన ప్రాంతానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు మంజూరు ఇవ్వలేదు. జహీరాబాద్, సంగారెడ్డి అభివృద్ధి పై ముఖ్య మంత్రి దృష్టిసారించాలని అన్నారు.మహాలక్ష్మీ పథకం మహిళలకు ప్రతి నెల రూ. 2500 ఇస్తామని చెప్పి నేటికి 32 నెలలు గడుస్తున్నా ఒక్కరికి ఇవ్వలేదు ఈవిధంగా ప్రతి మహిళకు ముఖ్యమంత్రి 80వేల రూపాయలు బాకీ పడ్డాడు. గత రెండున్నరేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా 30 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారు. రైతులకు రైతుబంధు నిధులు ఇవ్వకుండా రైతులను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి పవిత్రమైన రోజు 15 ఆగష్టున ఇవిదంగా పచ్చి అబద్దాలు చిల్లర మాట్లాడిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అన్నారు. ఇలాంటి చిల్లర మాటలను ప్రజలు నమ్మేస్థితి లో లేరు ప్రజలు మీకు బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, శివకుమార్, యస్.గోపాల్, సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి, సంఘమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అన్నసాగర్ దర్గా ఉర్సు ప్రారంభం

**అందోల్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):**

అన్నసాగర్ దర్గా 79వ ఉర్సే షరీఫ్ వార్షిక ఆరాధన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాలో పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా పీఠాధిపతి బాధ్యతలు చేపట్టిన కుత్బోద్దిన్ ఉస్సేన్ శుత్తారిని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ శాలువాతో సత్కరించారు. అనంతరం దర్గా తరపున క్రాంతి కిరణ్‌తో పాటు ఆయన వెంట ఉన్న బీఆర్ఎస్ నాయకులు పి. జైపాల్ రెడ్డి, పి. నారాయణ ముదిరాజ్, పట్లూరి శివశేఖర్, డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, బిర్ల శంకర్, రఫిక్‌లను సన్మానించారు. పీఠాధిపతి వారికి ఆశీర్వచనాలు అందించారు. ఉర్సు ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి.



# జహీరాబాద్ దళిత ఎమ్మెల్యే మాణిక్ రావు ని అవమానించిన సియం రేవంత్ రెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు 16(ప్రజా జ్యోతి న్యూస్)**



జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లాలో మమేకమైన జరిగిన ప్రభుత్వ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమానికి జహీరాబాద్ శాసనసభ్యులకు ఆహ్వానించక పోవడం దళిత వర్గ దళిత వర్గానికి చెందిన మాణిక్ రావుని అవమానించడం అని దళిత సంఘాల నాయకుల తరపున డిమాండ్ చేస్తున్నాం. రేవంత్ రెడ్డి అహంకార పూరి తంగా వ్యవహరిస్తున్నారు దళిత జాతిని మరియు జహీరాబాద్ ఎమ్మెల్యేకి వెంటనే క్షమాపణ చెప్పాలని దళితుల పట్ల ప్రేమ ఉన్నదని చెప్పే నీవు ఇప్పటివరకు దళితులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించావో తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాం. మాటలు గారడీతో జనాలు మభ్య పెట్టడం కాదు నీవు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలి అంతేకాకుండా ఆరు గ్యారెంటీల పేరుతో వచ్చిన నీవు కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు చేస్తున్న మోసాలను గురించి మాణిక్ రావు అడుగుతాడని భయంతో నీవు ఆహ్వానించలేదు! నీకు మా జాతుల పట్ల వివక్ష తప్ప ప్రేమ లేదు కాంగ్రెస్ పార్టీ దళితులకు చేస్తున్న మోసాలను గురించి ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్నాడని కారణంతోనే జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ని సంగారెడ్డి ప్రభుత్వ మీటింగ్ కు పిలువ లేదని తెలియజేస్తూ దళితుల పట్ల దాడులు జరుగు తున్న ప్రభుత్వం మౌనంగా ఉంటూ మా పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే వచ్చే ఎలక్షన్లో ప్రభుత్వానికి గద్దె దించడానికి అయినా మా జాతులు మమేకం అయితా యని తెలియజేస్తున్నాం. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డి కి పిలువ లేనందున వెంటనే దళిత ఎమ్మెల్యే మాణిక్ రావుకి క్షమాపణ చెప్పాలని జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఎన్.రాజు,దీపక్( అప్పి) బిఆర్ఎస్ కౌన్సిసిలర్ నీయోజకవర్గం అధ్యక్షుడు బండి మోహన్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్, ఎస్సి సెల్ టౌన్అధ్యక్షులు ఎర్రోళ్ల శివప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి లవన్ సందీప్,ఉగ్గెలి మధు, పి.రాజు తదితరులు డిమాండ్ చేశారు.

# వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**కల్హేర్. 16.ఆగస్టు ప్రజా జ్యోతి**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో జరిగిన వివాహ వేడుకల్లో గౌరవ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.కల్హే ర్ /సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన బాలయ్య గారి కుమారుడి వివాహ వేడుకలో, కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన మల్దొడ్డి సంగయ్య గారి మనవరాలి వివాహ వేడుకలో, అలాగే శంకరంపేట (ఏ) మండలం మల్కాపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ విజయరామరాజు గారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ గారి కోడలి వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, రామ్ సింగ్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ గౌడ్, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ పండరి, లింగయ్య సార్, నాయకులు రాములు, శ్రీనివాస్, నారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# గుట్టలు సైతం అమ్మేస్తున్నారా?

## - పి.ఎల్.సి. ఫార్మ్ ల్యాండ్‌పై బీఎస్పీ నేత సంచలన ఆరోపణలు





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 16:**

నగల్గిద్ద మండలం కరస్‌గుత్తిలోని గంగారాం తండా సమీపంలో గుట్టలను సైతం పి.ఎల్.సి. ఫార్మ్ ల్యాండ్ పేరుతో గుంటల చొప్పున విక్రయిస్తున్నారని నారాయణఖేడ్ బీఎస్పీ అధ్యక్షుడు ఎనుముల తుకారాం ఆరోపించారు. ఆదివారం ఆయన ఫార్మ్ ల్యాండ్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడికి వచ్చిన కొనుగోలుదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తుకారాం మాట్లాడుతూ.. ప్రజలను ఆకర్షించేందుకు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ, సాగుకు అనుకూలంగా లేని భూములను సాగుభూములుగా చూపించి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఫార్మ్ ల్యాండ్‌లో గుంటల చొప్పున భూములను విక్రయిస్తూ రైతుబంధు, రైతు బీమా వంటి పథకాల పేరుతో కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారని అన్నారు. అయితే సంబంధిత భూములు గుట్టలపై ఉండటంతో సాగునీటి వనరులు అందుబాటులో లేవని, అక్కడ చెట్లు పెంచి భవిష్యత్తులో భారీ లాభాలు పొందవచ్చంటూ ప్రజలను నమ్మిస్తున్నారని విమర్శించారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేస్తారని, భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందుగానే వాస్తవాలను బయటపెట్టాలని అన్నారు. పి.ఎల్.సి. ఫార్మ్ ల్యాండ్‌కు ఉన్న అనుమతులు, భూముల అసలు స్వరూపం, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామస్థాయిలో క్రీడా సందడి.. ఉత్సాహంగా కేఎల్‌పీఎల్ వాలీబాల్ టోర్నమెంట్

**అందోల్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి):**

గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో కన్సాన్‌పల్లి గ్రామంలో కేఎల్‌పీఎల్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆదివారం నిర్వహించారు. కేఎల్‌పీఎల్ నిర్వాహకులు బాలకృష్ణ, ప్రవీణ్, క్రిష్ణల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో పలు జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.హోరాహోరీగా సాగిన పోటీల్లో క్రీడాకారులు ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల అనంతరం విజేత జట్లకు నిర్వాహకుడు ప్రవీణ్ బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం, యువతలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ గ్రామస్థాయిలో మరిన్ని క్రీడా పోటీలను నిర్వహించి యువతను ప్రోత్సహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఈశ్వర్, శ్రీనివాస్, మహేష్, భాగేష్, కల్యాణ్, పాపయ్య, కిట్టు, శివచెందర్, క్రీడాకారులు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.





# రేవంత్ రెడ్డి ప్రశంసల వర్షంలో... తడిసి ముద్దయిన జగ్గారెడ్డి



## - ఖాళీ చేతులతో ఇళ్లకు చేరిన మున్సిపల్ చైర్మన్లు సర్పంచులు...

- సీఎం రాక లాభమా? నష్టమా?- ప్రతిపక్షాల్లో, ప్రజల్లో జోరుగా చర్చలు
- జగ్గారెడ్డి పై ఎనలేని ప్రేమాభిమానాలు చాటిన సీఎం
- రాహుల్ గాంధీతో సన్నిహితంపై కితాబు
- వెయ్యి కోట్లు, వజ్రాలు ఇచ్చినా ఇలాంటి నాయకుడు దొరకడని జగ్గారెడ్డిని ఆకాశానికి ఎత్తిన రేవంత్
- ప్రశంసలు తప్పా సంగారెడ్డికి ఒరిగిందేమీ లేదంటున్న ప్రతిపక్షాలు
- సీఎం సభ ఎన్నికల ప్రచారాన్ని తలపించిందంటున్న ఆపోజిషన్ లీడర్స్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ ఎర్ర వీరేందర్ గౌడ్:**

సీఎం రేవంత్ రెడ్డి కురిపించిన ప్రశంసల వర్షంలో జగ్గారెడ్డి తడిసి ముద్దయ్యారు. 1000 కోట్ల కన్నా వజ్రాల కన్నా, జగ్గారెడ్డి నాయకత్వం గొప్పదని రేవంత్ రెడ్డి జగ్గారెడ్డిని ఆకాశానికి ఎత్తారు. ఓవైపు జగ్గారెడ్డి పై ప్రశంసల వర్షం కురిపిస్తూనే... జగ్గారెడ్డి లాంటి నాయకుడు ఓడిపోవడం ప్రజల దురదృష్టమని, జగ్గారెడ్డి ఓడిపోవడం కూడా అదృష్టమేనని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విశేషం.సీఎం ప్రశంసలు కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. మరోవైపు సీఎం వచ్చి పోయినా సంగారెడ్డి నియోజకవర్గానికి, సంగారెడ్డి జిల్లాకు ఒరిగిందేమీ లేదని ప్రతిపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి.కోట్లు ఖర్చుపెట్టి నిర్వహించిన సీఎం సభ ఎన్నికల ప్రచారాన్ని తలపించిందని విమర్శిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిధులేమీ ఇవ్వకుండా గతంలో ఏ సీఎం వెళ్లలేదని ఈ మారు దానికి భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డి గడ్డపైకి వచ్చి జిల్లాకు మొండిచేయి చూపి వెళ్లారని ప్రతిపక్షాల నేతలు ఆరోపిస్తున్నారు.ఒకపక్క ప్రతిపక్షాలు జిల్లా అభివృద్ధి గురించి విమర్శలు చేస్తుంటే మరొకపక్క జగ్గారెడ్డి అభిమానులు మాత్రం సీఎం సక్సెస్ అంటూ సంబరాలు చేసుకుంటున్నాయి.

**ఖాళీ చేతులతో ఇళ్లకు చేరిన మున్సిపల్ చైర్మన్లు సర్పంచులు**

సంగారెడ్డి గడ్డపైకి ముఖ్యమంత్రి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి రావడంపై సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గంలోని మునిసిపల్ చైర్మన్లు, సర్పంచులు భారీ సంఖ్యలో జన సమీకరణ చేసి ప్రజలు, కార్యకర్తలు, అభిమానులతో సీఎం సభకు తరలి వెళ్లారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణాల్లో గ్రామాల్లో చెప్పుకునే అభివృద్ధి లేకపోవడంతో కాంగ్రెస్ పాలనలోనైనా నిధులు వస్తాయన్న ధీమాతో సీఎం సభలో సంతోషంగా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సభలో సీఎం నోటి వెంట పట్టణాలు గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరు ప్రకటన వస్తుందని ఎదురుచూపులు చూశారు. తీరా సీఎం నోటి వెంబడి కేవలం ప్రశంసలు, ఆప్యాయత, అనురాగం, ప్రేమ, మంచితనం వంటి మాటలు తప్పా అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిధులు ఇస్తున్నట్టు ఒక్క మాట కూడా రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్లు సర్పంచులు ఖాళీచేతలతో ఇళ్లకు చేరుకున్నారు.

---

# సీఎం రేవంత్‌రెడ్డి సభ ప్రజలకు తీవ్ర నిరాశ

## - మున్సిపల్‌లో ఒక్కో వార్డుకు రూ.8 కోట్లు ఎందుకు ప్రకటించలేదు?

## - సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలను అవమానించేలా సీఎం సభ: బీఆర్ఎస్ నేతలు


## - ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సభగా మార్చారు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**



సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీడియా సమావేశం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించిన సభ ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సమావేశంగా మార్చారని, స్థానిక ఎమ్మెల్యేకు కనీస సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం నిర్వహించడం అహంకారానికి నిదర్శనమని ఆరోపించారు.సంగారెడ్డి మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు రూ. 8 కోట్ల చొప్పున నిధులు ప్రకటిస్తారని ప్రజలు ఆశించారని, కానీ ముఖ్యమంత్రి ఆ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు, పెండింగ్‌లో ఉన్న ఎస్ డిఎఫ్,టియు ఎఫ్ఐడిసి మార్కెట్‌యార్డుల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి అధికారిక పర్యటన కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఉపయోగం లేదు ..సంగారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చి ప్రజలకు ఏం ఇచ్చారు? మాటలు తప్ప నిధులు ఎక్కడ? హామీలు ఎక్కడ? అభివృద్ధి ప్రకటనలు ఎక్కడ? అని ప్రశ్నించారు.సీఎం సంగారెడ్డికి వస్తున్నారంటే జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, జిల్లాకు కొత్త అభివృద్ధి పనులు, నిధులు, కీలక ప్రాజెక్టులపై ప్రకటనలు వస్తాయని ఎదురుచూశారని కానీ సీఎం పర్యటనలో సంగారెడ్డి నియోజకవర్గానికి గానీ, జిల్లాకు గానీ కొత్తగా చెప్పుకోదగ్గ నిధులు ప్రకటించకుండా ప్రజల ఆశలపై నీళ్లు చల్లారని విమర్శించారు.“ కొండంత ఆశ పెట్టుకుంటే గోరంత కూడా ఇవ్వలేదు.చేతిలో చిల్లిగవ్వ లేకుండా మాటలతో కోటలు కట్టారు.” అని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాన్ని కూడా రాజకీయ వేదికగా మార్చి గత ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప, ప్రస్తుత ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాకు ఏం చేయబోతుందో చెప్పలేదని అన్నారు.సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎన్నో అవసరాలు ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయడంతో పాటు కొత్తగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వైద్యం, విద్య, మౌలిక వసతులకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ సీఎం పర్యటనలో వీటిపై ఒక్క స్పష్టమైన హామీ కూడా ఇవ్వకపోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు.“పొగడ్తలతో పొట్ట నిండదు.. మాటలతో అభివృద్ధి జరగదు.మాట ఇచ్చి మరిచిపోవడం సులభం.. కానీ ప్రజలు మాత్రం మరిచిపోరు.” అన్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారిక కార్యక్రమాన్ని రాజకీయ ప్రచార సభలా మార్చడం సరికాదని, సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా రాజకీయ విమర్శలు పక్కనపెట్టి సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు ప్రకటించాలని డిమాండ్ చేశారు.సంగారెడ్డి ప్రజలు మాటలు కాదు.. చేతల్లో అభివృద్ధి, ప్రకటనలు కాదు.. నిధులు, హామీలు కాదు.. అమలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.మీడియా సమావేశంలో ఎస్కే రషీద్, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, చక్రపాణి , కౌన్సిలర్ జాఫర్,కాసిని శ్రీకాంత్, పార్టీ నాయకులు కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు చేరని నల్లవాగు నీరు



## - డి-6 కాలువ పరిధిలో నిలిచిన వరి నాట్లు ఖానాపూర్ వరకు నీరు అందక రైతుల ఆందోళన

**కల్హేర్. 16.ఆగస్టు. ప్రజా జ్యోతి.**

కల్హేర్: నల్లవాగు జలాశయం నుంచి అధికారులు సాగునీటిని విడుదల చేసినప్పటికీ, చివరి ఆయకట్టు రైతులకు మాత్రం నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా డి-6 కాలువ పరిధిలోని ఖానాపూర్ గ్రామం వరకు కూడా సాగునీరు చేరకపోవడంతో వరి నాట్లు నిలిచిపోయాయని వారు తెలిపారు.

సకాలంలో సాగునీరు అందకపోతే పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నల్లవాగు ప్రాజెక్టు కాలువ వ్యవస్థకు సంబంధించి గతంలో భూసేకరణ, కాలువల నిర్వహణ తదితర అంశాల్లో సమస్యలు ఏర్పడి, ప్రస్తుతం కాలువల పరిస్థితి సరిగా లేకపోవడం కూడా నీరు చివరి ఆయకట్టుకు చేరకపోవడానికి కారణమని రైతులు పేర్కొంటున్నారు.ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు, కాలువల వివరాలు రికార్డుల్లో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు సాగునీరు అందడం లేదని వారు చెబుతున్నారు. గతంలో కాలువ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు సంబంధించిన సమస్యలను కూడా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని వారు కోరుతున్నారు..

కుడి కాలువ ద్వారా నీరు అందే ప్రాంతాల్లో సుల్తానాబాద్, గోసాయిపల్లి, పోచాపూర్, బీబీపేట, ఖానాపూర్(కె), ఇందిరానగర్, కృష్ణాపూర్, కల్హేర్, మార్డి, ఫతేపూర్ గ్రామాలు ఉన్నట్లు వివరాలు లభించాయి.

నల్లవాగు ప్రాజెక్టు నుంచి విడుదలయ్యే నీరు చివరి ఆయకట్టు వరకు సక్రమంగా చేరేలా కాలువలను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, డి-6 కాలువ పరిధిలోని రైతులకు తక్షణమే సాగునీరు అందించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

"సాగునీరు సకాలంలో అందితేనే పంటలను కాపాడుకోగలం. చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

